# టీడీపీలో 'మహా' పండుగ



- నియోజకవర్గాల్లో మినీ మహానాడుకు ఏర్పాట్లు
- నేటి నుంచి నియోజకవర్గాల్లో నిర్వహణ
- 22న జిల్లాస్థాయి మినీ మహానాడు
- ఎమ్మెల్యేల నేతృత్వంలో సభలు, ర్యాలీలు
- హాజరుకానున్న ఎంపీ కేశినేని శివనాథ్
- పర్యవేక్షించనున్న జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురాం

(ఆంధ్రప్రభ, ఎన్టీఆర్ బ్యూరో)

తెలుగుదేశం పార్టీలో అతి ముఖ్యమైన మహానాడు పండుగ సందడి ప్రారంభమైంది. పార్టీ ఆవిర్భావ అధ్యక్షుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఏటా మే 27 నుండి 29 వరకు మహానాడు ను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ క్రమంలోనే రెండు సంవత్సరాలకు ఒకసారి పార్టీని సంస్థగతంగా మరింత బలోపేతం చేయడం, నిర్మాణాత్మక ప్రక్రియ లో సంస్థాగతంగా మార్పులు చేర్పులు చేయడం, నియోజకవర్గ, జిల్లాస్థాయిలో మినీ మహానాడులో నిర్వహిస్తుంటారు. ఈ నేపథ్యంలోనే ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ఈనెల 20 మంగళవారం నుండి అన్ని నియోజకవర్గాల్లో మినీ మహానాడులు, 22వ తేదీన జిల్లాస్థాయి మహానాడు ను నిర్వహించేందుకు జిల్లా తెలుగుదేశం పార్టీ ఏర్పాట్లు పూర్తి చేసింది. జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో నిర్వహించే మినీ మహానాడులో భాగంగా ప్రత్యేక సభలో ర్యాలీలను నిర్వహించనున్నారు. అలాగే పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే క్రమంలో కొత్త కమిటీల ఏర్పాటు కూడా పూర్తి చేయమన్నారు. మినీ మహానాడులో ఆయా ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అభివృద్ధి అంశాలపై చర్చించి తీర్మానాలు చేయనున్నారు. ఈ తీర్మానాలను రాష్ట్ర కమిటీకి పంపించమన్నారు. ఈనెల 25వ తేదీలోగా నియోజకవర్గ, జిల్లాస్థాయి మినీ మహానాడులను పూర్తి చేసి ఈనెల 27వ తేదీ నుండి కడపలో జరిగే మహానాడుకు తెలుగు తమ్ముళ్లందరూ భారీగా తరలి వెళ్ళనున్నారు.



మహానాడు జరిగే లోపు డివిజన్ పట్టణ మండల పార్టీ కమిటీలను పూర్తి చేయాల్సి ఉంటుంది. వరుసగా మూడుసార్లు లేదా ఆర్ ఏళ్ల పాటు మండల పట్టణ అధ్యక్షులుగా పనిచేసిన వారిని మార్పు చేసి ఆ స్థానంలో కొత్తవారికి అవకాశం కల్పించాల్సి ఉంటుంది. ఆయా స్థానాలలో ఇప్పటికే పార్టీకి క్రియాశీలకంగా పని చేసిన వాళ్ళు, పార్టీ సూచనలు ఆదేశాలు క్రమం తప్పగా పార్టీ పాటిస్తూ క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేసిన వారికి అన్ని స్థాయి కమిటీలలో అవకాశం కల్పించాల్సి ఉంటుంది.

### నేటి నుండి జిల్లాలో మినీ మహానాడులు

ఎన్టీఆర్ జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో నేటి నుండి మినీ మహానాడులు ప్రారంభం కానున్నాయి. 7 నియోజకవర్గాల పరిధిలో నిర్వహించే అన్ని మినీ మహానాడులకు విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేసినేని శివనాద్ ముఖ్యఅతిథిగా హాజరు కావడంతో పాటు, పార్టీ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాం సారథ్యంలో, నియోజకవర్గ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఈ మినీ మహానాడులు జరగనున్నాయి. మొదటిగా ఈనెల 20వ తేదీ మంగళవారం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో సెంట్రల్ నియోజకవర్గ మినీ మహానాడు సింగ్ నగర్ లోని పైపులు రోడ్డు షాదీ ఖానాలో జరగనుంది. తరువాత మైలవరం నియోజకవర్గ శాసనసభ్యుడు వసంత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో మైలవరం పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వెనుక ఎస్వీఎస్ కళ్యాణమండపంలో మినీ మహానాడు ను నిర్వహించనున్నారు. తర్వాత జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యుడు శ్రీరామ్ రాజగోపాల్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట నియోజకవర్గ మినీ మహానాడు జగ్గయ్యపేట పట్టణంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్నారు. తరువాత నందిగామ నియోజకవర్గం శాసన సభ్యురాలు, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో నందిగామ నియోజకవర్గ మినీ మహానాడు ను నందిగామ పట ట్టణం మధిర ఆర్చి రోడ్డు ఆర్ఎస్ గార్డెన్స్ లో నిర్వహించనున్నారు. అలాగే ఈనెల 21 బుధవారం తిరువూరు శాసనసభ్యుడు కొలికపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తిరువూరు పట్టణంలో మినీ మహానాడు నిర్వహించేందుకు ఏర్పాట్లు అన్ని పూర్తి చేశారు. అలాగే 21వ తేదీ బుధవారం విజయవాడ పశ్చిమ, తూర్పు నియోజకవర్గాల మినీ మహా నాడులు కూడా నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు.

### 22న జిల్లాస్థాయి మహానాడు

నియోజకవర్గాలలో మినీ మహానాడులు పూర్తయిన తర్వాత జిల్లా స్థాయి మహానాడున నిర్వహించేందుకు జిల్లా తెలుగుదేశం పార్టీ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఏడు నియోజకవర్గాలలో మినీ మహానాడులు పూర్తయిన తర్వాత ఈనెల 22వ తేదీన జిల్లాస్థాయి మహానాడు ను మైలవరం నియోజకవర్గంలోని గుంటుపల్లి లో ఉన్న సీకే కన్వెన్షన్ లో నిర్వహించనున్నారు. ఎన్టీఆర్ జిల్లాకు నడిబొడ్డిలో ఉన్న ఈ ప్రాంతంలో మహానాడు నిర్వహణ సులభంగా ఉండడంతో పాటు, నలుమూల నుండి కార్యకర్తలు నాయకులు త్వరగా చేరుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇక్కడ నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తి చేశారు.

## నిజంగా అందరికీ పండుగే..

పార్టీ జెండా వీడకుండా, భుజం మీద మోస్తున్న ప్రతి కార్యకర్తకు మహానాడు నిజమైన పండుగే. ఈ మహానాడులో నాయకులు కార్యకర్తలు ఒక్కటై కష్టసుఖాలను పంచుకుంటారు. ప్రజల సమస్యలను, పార్టీ, ప్రభుత్వం చేయాల్సిన పనులను చర్చించి తీర్మానాలు చేస్తాం. ఈ మహానాడుకు ప్రతి ఒక్క కార్యకర్తను సాదరంగా ఆహ్వానిస్తాం. కార్యకర్త మాకు ముఖ్యఅతిథి.

**నెట్టెం రఘురాం,మాజీ మంత్రి,అధ్యక్షుడు**
**తెలుగుదేశం పార్టీ, ఎన్టీఆర్ జిల్లా**



**LOSS OF PASSPORT**

I, **KATURI KISHORE BABU** S/o. **Katuri Joseph**, R/o. D.No.9-77-1, Manikonda Village, Unguturu Mandal, Krishna District-521260. I lost my original passport (issued on 05-05-2004) No.**E8984229** on **15-05-2025** while traveling from my residence to Kankipadu Register Office for taking xerox on vehicle. If anybody finds it, please inform me.

**Cell: 9505633429**

## సేఫ్టీ అవార్డులు అందుకున్న
# విజయవాడ డివిజన్ ఉద్యోగులు



**కేదారేశ్వరపేట, మే, 19 (ఆంధ్రప్రభ) :** విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండటం, అసురక్షిత పరిస్థితులను నివారించడానికి సకాలంలో చర్యలు తీసుకున్నందుకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ విజయవాడ డివిజన్‌లోని ఇద్దరు ఉద్యోగులకు ఎంప్లాయ్ ఆఫ్ ది మంత్' సేఫ్టీ అవార్డులను అందజేశారు.

విజయవాడ డివిజన్‌కు చెందిన ఇద్దరు ఉద్యోగులు ఏప్రిల్–2025 సంవత్సరానికి 'ఎంప్లాయీస్ ఆఫ్ ది మంత్' సేఫ్టీ అవార్డులను గెలుచుకున్నారు శేషాద్రి ఎక్స్‌ప్రెస్ కోచ్‌లో లీడింగ్ ట్రాలీ ఫ్రేమ్ స్ట్రెంథనింగ్ బాక్స్ వెల్డింగ్ పగుళ్లను గమనించినందుకు కాకినాడలోని మెకానికల్ విభాగానికి చెందిన టెక్నీషియన్ గ్రేడ్–2 దర్లా బంగారి ఉన్నారు. గన్నవరంలో ముందుగా స్టేబుల్ చేయబడినప్పుడు లోడ్ చేయబడిన గూడ్స్ రైలు యొక్క 21వ వ్యాగన్ నుండి చమురు లీకేజీని గమనించినందుకు ఆపరేటింగ్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన గన్నవరం మేనేజర్ జె. దుర్గా ప్రసాద్ ఉన్నారు.

**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
సమోదిత కార్యాలయం: 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 29-మే-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942516541 | ఉమ్మనేని దుర్గారావు |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

**యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**

**బంగారు ఆభరణాలైన తనఖా ఉంచిన ఆస్తుల యొక్క ఇ-వేలం కొరకు బహిరంగ ప్రకటన**

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు యావన్మంది ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా దిగువ ఖాతాలలో తనఖా ఉంచిన బంగారు ఆభరణాల యొక్క బహిరంగ వేలం దిగువ పేర్కొనబడిన శాఖ వద్ద యాక్సిస్ బ్యాంక్ ద్వారా నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.
దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు హామీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు ("గోల్డ్ లోన్ సౌకర్యం") తనఖా ఉంచుటపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సౌకర్యం పొందారు. పొందిన బంగారు రుణ సౌకర్యం నిమిత్తం వారు చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించుటకు రుణగ్రహీతలు / గ్యారంటార్లకు తెలుపుతూ రుణగ్రహీతలు / గ్యారంటార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేయబడినవి. రుణగ్రహీతలు/గ్యారంటార్లు చెల్లించవలసిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, బ్యాంకు వారు తనఖా ఉంచిన వాటిని స్వాధీనపర్చుకుని మరియు **"ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే, "ఉన్నది ఉన్నట్లుగానే", "అక్కడ ఏది ఉంటే అలాగే"** మరియు **"ఎటువంటి రుణబాధ్యత లేకుండా" 30 మే, 2025 (తేది)న మధ్యాహ్నం 12.30** నుండి **మధ్యాహ్నం 3.30** (వేలం సమయం) వరకు దిగువ ఆస్తి షెడ్యూలులో మరింత ప్రత్యేకంగా పేర్కొనబడిన తనఖా ఉంచిన బంగారు ఆభరణాల యొక్క ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించారు.

**రుణగ్రహీతలు మరియు చెల్లించవలసిన బకాయి మొత్తం యొక్క వివరాలు**

| క్ర. సం. | శాఖ పేరు | రుణఖాతా నెంబరు | ఖాతాదారు పేరు | చెల్లించవలసిన మొత్తం బకాయి | డిమాండ్ నోటీసు తేది | స్థూల బరువు | నికర బరువు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | కైకలూరు కెఐకె ఎపి | ***********1346 | కట్టా నాగరాజు | 160597 | 02-జనవరి-25 | 23.5 | 22.7 |
| 2 | చిల్లకల్లు ఎపి | ***********5595 | భుక్య శ్రీకాంత్ | 118201 | 03-ఏప్రిల్-25 | 24 | 22.6 |
| 3 | గుడివాడ ఎపి | ***********3560 | తోట మురళి కృష్ణ | 96995 | 03-ఏప్రిల్-25 | 19.9 | 18.6 |
| 4 | నడిమితిరువూరు ఎపి | ***********2963 | కొలికపోగు నాగరాజు | 124882 | 26-ఫిబ్రవరి-25 | 25 | 24.51 |
| 5 | విజయవాడ ఎపి | ***********7600 | సతీష్ కుమార్ ఈత | 198098 | 26-ఫిబ్రవరి-25 | 56.6 | 52 |

ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతా తొలగించుటకు / వేలం తేదీ మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ వారు అధికారం కలిగి ఉన్నారు. **మధ్యాహ్నం 12.30 నుండి మధ్యాహ్నం 3.30 మధ్య (సమయం)** ఆన్‌లైన్ https://egold.auctiontiger.net (ఆన్‌లైన్ అమ్మకందారు యొక్క వెబ్‌సైట్) లో నిర్వహించబడును. వివరణాత్మక నియమ నిబంధనల కొరకు, దయచేసి ఇవ్వబడిన వెబ్‌సైట్ https://egold.auctiontiger.net (ఆన్‌లైన్ అమ్మకందారు యొక్క వెబ్‌సైట్) నకు దయచేసి లాగాన్‌కండి.

**సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**

**बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా**
రీజనల్ స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, విజయవాడ

**(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క 8 (6) రూలు ప్రకారం SARFAESI చట్టం 2002 నందు నిర్ధారించిన పరిధిలో 30 రోజుల నోటీసు.**

**బ్యాంక్ ఆఫ్ బరోడా, నూజివీడు బ్రాంచ్** తరపున ఈ దిగువ తెలిపిన సంబంధిత రుణఖాతాలకు సంబంధించి సంబంధిత **ఋణగ్రహీత : శ్రీమతి వీర్ల విజయలక్ష్మి, కుమారి వీర్ల కీర్తి ప్రియ (సహ–ఋణగ్రహీత) మరియు శ్రీ వీర్ల శ్రీనివాసరావు (హామీదారు)** లకు క్రింద తెలియజేసిన మొత్తములు చెల్లించవలసినదిగా **తేది.07.09.2017న నూజివీడు బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీ చేసినారని మీ అందరూ గమనించగలరు.
అటు తర్వాత, **బ్యాంక్ ఆఫ్ బరోడా, నూజివీడు బ్రాంచ్** కు చెల్లించవలసిన బకాయిలకు సంబంధించి చట్టంనకు లోబడి 13(4) విభాగం నియమావళి పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులను **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారి **తేది.18.11.2017న** స్వాధీనత తీసుకోవటమైనది మరియు **SARFAESI** చట్టం పరిధిలో ప్రాంతీయ భాష మరియు ఇంగ్లీషు వార్తా పత్రికలలో ఆయా తేదీలలో సదరు స్వాధీనతా ప్రకటన కూడా ప్రచురించటమైనది.
కనుక, చట్టంనకు లోబడి మరియు అందలి రూల్సు యొక్క నియమావళి ననుసరించి, అమ్మకమునకు ముందుగా దిగువ వివరించిన సంబంధిత తేదీలలో పూర్తి బకాయి మొత్తములు చెల్లించవలసినదిగా సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8(6) నిబంధన క్రింద నేను 30 రోజుల నోటీసు కూడా పంపటమైనది.
మీ అందరికి ఈ నోటీసు తేదీ నుండి 30 దినములలోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి, బ్యాంకు స్వాధీనంలో నున్న ఆస్తులను విడిపించుకోవలసినదిగా చిట్ట చివరి అవకాశం ఇవ్వటమైనది. అట్లు చేయుటలో విఫలమైనచో, ఏదైన ఈ క్రింది పద్ధతి ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ–వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.
చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగంవాటిల్లకుండా పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయటమైనది.

**ఋణగ్రహీత/హామీదారు వివరములు : ఋణగ్రహీత : శ్రీమతి వీర్ల విజయ లక్ష్మి,** భర్త : ఎస్.వి. శ్రీనివాసరావు, డి.నెం.31-22-21, మాచవరం, విజయవాడ - 520004. **సహ-ఋణగ్రహీత: కుమారి వీర్ల కీర్తి ప్రియ,** తండ్రి : ఎస్.వి. శ్రీనివాసరావు, డి.నెం.31-22-21, మాచవరం, విజయవాడ - 520004. **హామీదారు: శ్రీ వీర్ల శ్రీనివాసరావు,** తండ్రి : వీర్ల నారాయణ రావు, డి.నెం.31-22-21, మాచవరం, విజయవాడ - 520004. **(Term Loan (Housing Loan) A/c No. 45160600001309).**

| డిమాండ్ నోటీసు తేది: | స్వాధీనత నోటీసు తేది: | రూల్ 8(6) నోటీసు |
|---|---|---|
| 07.09.2017 | 18.11.2017 | తేది:08-05-2025 |

**చెల్లించవలసిన మొత్తం: తేది.27.07.2017** నాటికి **రూ.24,10,465.79** పై (అక్షరాల ఇరవై నాలుగు లక్షల పదివేల నాలుగు వందల అరవై ఐదు రూపాయల డెబ్బై తొమ్మిది పైసలు మాత్రమే) + **తేది.03.07.2017** నుండి వర్తించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొ॥నవి. **(తేది.27.07.2017 నుండి ఏవైనా జమలు ఉన్నచో మినహాయించబడును).**

**స్థిరాస్తుల వివరములు:**
**ఐటమ్ నెం.1 :** కృష్ణాజిల్లా, నూజివీడు సబ్ రిజిస్ట్రీ, నూజివీడు రెవెన్యూ మండలం, నూజివీడు మున్సిపాలిటీ ఏరియా, నూజివీడు టౌన్ వద్ద డోర్ నెం.6-105, ఆర్.ఎస్.నెం.740/3 లోని 754.40 చ॥గ॥లు లేదా 630.77 చ॥మీ॥ల విస్తీర్ణం మొత్తంలో 36.00 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా విస్తీర్ణంతో గల నివాస ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** కంచర్ల వెంకయ్య గారి ఆస్తి కొంతమేర మరియు తాడెపు పద్మావతి గారి ఆస్తి కొంతమేర, **దక్షిణం:** వేల్పూరి రామయ్య గారి ఆస్తి, **పడమర :** రోడ్డు, **ఉత్తరం :** సంగా వెంకట సుబ్బమ్మ గారి భూమితో కూడిన ఇంటి ఆస్తి.
**ఐటమ్ నెం.2 :** కృష్ణాజిల్లా, నూజివీడు సబ్ రిజిస్ట్రీ, నూజివీడు, సమత నగర్, 754.40 చ॥గ॥ల మొత్తంలో 36.00 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా విస్తీర్ణంతో పైన తెలిపిన ఐటమ్ నెం.1లో నిర్మించిన పవన్ రెసిడెన్సీ క్రింది అంతస్తు నందు 1000 చ॥అ॥ ప్లింత్ ఏరియాతో గల నివాస ఫ్లాట్ నెం.104 యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై.

**తేది : 08-05-2025** **సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి**
**ప్రదేశం : విజయవాడ** **బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచ్, విజయవాడ**